www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 22 సెప్టెంబర్ 2024

5

చిత్తూరు

23న కుప్పంకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లాలో ఒక రోజు పర్యటనలో భాగంగా ఈనెల 23న కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జలవనరుల శాఖ మంత్రి ఈనెల 23న సోమవారం ఉదయం 11 గంటలకు కుప్పంలోని కుప్పం బ్రాంచ్ కెనాల్ టేక్ ఆఫ్ పాయింట్, కె 1 పంపింగ్ హౌస్‌లను తనిఖీ అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహం చేరుకొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈకార్యక్రమం అనంతరం సాయంత్రం 4.50 గంటలకు కుప్పం రైల్వే స్టేషన్ చేరుకుకొని ట్రైన్‌లో విజయవాడ బయలుదేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పక్కాగా డంపింగ్ యార్డు నిర్వహణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలిక డంపింగ్ యార్డును పక్కాగా నిర్వహించాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరపాలక డంపింగ్ యార్డును కమిషనర్ తనిఖీ చేశారు. డంపింగ్ యార్డులో వర్మీ కంపోస్ట్ యూనిట్‌ను పరిశీలించి ఇప్పటివరకు ఎంత వర్మీ కంపోస్ట్ తయారు చేశారు, చేపట్టిన విక్రయాలపై ఆరా తీశారు. వర్మీ కంపోస్ట్ మరింత ఎక్కువగా తయారు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. విండ్రో కంపోస్ట్ పనులు సత్వరం ప్రారంభించాలన్నారు. వివిధ రకాల చెత్త నిర్వహణ కోసం తెప్పించిన పల్వరైజర్, బెయిలింగ్ మిషన్, కోకోనట్ షడ్డర్ మంత్రాలను సత్వరం వినియోగంలోకి తేవాలన్నారు. డంపింగ్ యార్డులో తలపెట్టిన బయోమైనింగ్ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం తలపెట్టిన స్థలాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ మంగసముద్రంలో వ్యర్థాల నిల్వపై వచ్చిన ఫిర్యాదుపై పరిశీలన చేశారు. రోడ్డుపై ఉన్న వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. వార్డు స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్దేశించిన మేర సకాలంలో పూర్తి చేయాలన్నారు. కమిషనర్ వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథం, వార్డు కార్యదర్శులు ఉన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న నగర కమిషనర్ నరసింహప్రసాద్

దామరపాకంకు దాహార్తి..

- రెండు వారాలుగా తప్పని తాగునీటి కష్టాలు
- నిరుపయోగంగా పైపులైను
- కార్యాలయానికే పరిమితమైన అధికారులు
- నీటి కోసం కిలోమీటరు వెళ్తున్న మహిళలు

బిందెడు నీటి కోసం గ్రామంలోని మహిళలు అష్టకష్టాలు పడుతున్నారు. తాగునీటి కోసం ఎక్కడో దూరాన ఉన్న పంట పొలాల బాటపడుతున్నారు. దాహార్తిని తీర్చండి సారూ అంటూ ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

ప్రజాశక్తి- విజయపురం (నగరి)

నగరి రూరల్ మండలం దామరపాకం పంచాయతీలో గత రెండు వారాలుగా తాగునీరు సరఫరా కావడం లేదు. తాగునీటి సమస్యపై పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. దీంతో తాగునీటి కోసం గ్రామంలోని మహిళలు బిందెలు చేతపట్టి కిలోమీటర్ దూరం వెళ్లి తెచ్చుకోవల్సిన దుస్థితి నెలకొంది. దామరపాకం పంచాయతీలో దామరపాకం, దామరపాకం దళితవాడ, ఎస్టీ కాలనీ మొత్తంగా 300 ఇళ్లు ఉన్నాయి. సుమారు 2వేల మంది పైగా జనాభా ఉన్నారు. గతంలో పంచాయతీకి రామాపురం నుంచి పైప్‌లైన్ ద్వారా తాగునీరు సరఫరా అయ్యేది. రెండు వారాలుగా రామాపురం నుంచి వచ్చే తాగునీరు టీవీ కండ్రిగ వరకు మాత్రమే వస్తున్నాయి.. ఏమని ప్రశ్నిస్తే నీరు ఎక్కడం లేదేని, అక్కడి వరకే వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు.. తాగునీరు ప్రజలతోపాటు మూగజీవాలు అల్లాడుతున్నాయని, దీంతో తాగునీటి కోసం కిలోమీటరు వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పైపులైను మరమ్మతులు చేసి తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

టీవీ కండ్రిగ వద్ద తాగునీరు పట్టుకుంటున్న మహిళలు

నిరుపయోగంగా పైపులైను

దామరపాకం పంచాయతీకి రామాపురం నుంచి పైప్‌లైన్ ద్వారా తాగునీరు సరఫరా అయ్యేది. అయితే గత రెండు వారాలుగా రామాపురం నుంచి వచ్చే తాగునీరు టీవీ కండ్రిగ వరకు మాత్రమే వస్తున్నాయి. ఆ తరువాత గ్రామమైన దామరపాకానికి తాగునీరు అందడం లేదు. తాగునీరు లేక ప్రజలతోపాటు మూగజీవాలు ఇబ్బంది పడుతున్నాయని అధికారులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో తాగునీటి కోసం కిలోమీటర్ దూరం నడిచి వచ్చి టివి కండ్రిగలో తాగునీరు తీసుకెళ్తున్నారు గ్రామస్తులు. గ్రామంలో ఎక్కువ శాతం మంది దినసరి కూలిలే.. రోజూ పనికి వెళ్లితేనే పూట గడిచేవారు ఉన్నారు.. రెండు వారాలుగా నీరు లేకపోవడంతో మహిళలు నీటికోసం ఎదురు చూస్తూ పనులు వదులుకోవల్సి వస్తోంది. ఉదయం నుంచే మహిళలు తాగునీటి కోసం కిలోమీటరు పరుగు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. ఓ పక్క నీరు లేదు.. మరోపక్క పనులు వదులుకోవల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

తమ గ్రామానికి తాగునీరు రాలేదని పలుమార్లు అధికారులకు తెలిపినా ఎవరు తమ గ్రామం వైపు కన్ను ఎత్తు చూడలేదని, ఫోన్ చేసినా కూడా సంబంధిత అధికారులు ఫోను తీయడం లేద గ్రామస్తులు చెబుతున్నారు. మండల అధికారులకు తమ సమస్యను చెప్పినా కూడా ఏమాత్రం పట్టించుకోలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతస్థాయి అధికారులు తమ సమస్యకు పరిష్కారం చూపాలని, లేకపోతే రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

రెండు వారాలుగా నీరు రాలేదు..

- ఉమ, గ్రామస్తురాలు

మా గ్రామానికి తాగునీరు వచ్చి రెండు వారాలైంది. అధికారులకు పలుమార్లు చెప్పాం పట్టించుకోలేదు. తాగునీటి కోసం తీవ్రఇబ్బందులు పడుతున్నాం.

తాగునీటి కోసం బిందెలతో నడిచి వెళ్తున్న మహిళలు

మూగజీవుల సైతం నీరు లేక అల్లాడుతున్నాయి. చేసేది ఏమీ లేక టిడి కండ్రిగ వరకు నడిచి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నాం.

కిలోమీటర్ దూరం వెళ్లాల్సి వస్తోంది.

- జయంతి, గ్రామస్తురాలు

టీవీ కండ్రికు మాకు కిలోమీటర్ దూరం ఉంది. మా ఊరికి తాగునీరు రావడం లేదు దీంతో మా గ్రామం నుంచి కిలోమీటర్ దూరం నడిచి వెళ్లి తాగునీరు తీసుకొస్తున్నాము. తాగునీటి కోసం ఎదురు చూడటం వలన కూలి పని కూడా వెళ్లలేకపోతున్నాం. చాలా రోజుల నుంచి నీళ్లు లేవని అధికారులకు చెబుతూనే ఉన్నాం అయినా పట్టించుకోవడం లేదు.. ఇంకైనా తాగునీటి సమస్యను పరిష్కరించండి..

మంత్రిని కలిసిన ద్రావిడ వర్సిటీ వీసీ

ప్రజాశక్తి- గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.దొరస్వామి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వైవి.కిరణ్ కుమార్ ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. 13 నెలలపాటు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులకు పెండింగ్ జీతాలు విడుతల చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ద్రావిడ విశ్వవిద్యాలయంలో రూసా నిధులతో నూతనంగా నిర్మించిన భవనాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందింస్తూ త్వరలో తెలియజేస్తామన్నారని వారు తెలిపారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ద్రావిడ సిబ్బంది

'పరిసరాల శుభ్రత అందరి బాధ్యత'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నివాసప్రాంతాలను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు. స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాల్లో భాగంగా శనివారం గిరింపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుభ్రత, ప్లాస్టిక్ లేని జీవనం అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ శుభ్రతా కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు శుభ్రత పాటిస్తూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకొనేలా మిగిలిన వారికి అవగాహన కల్పించాలన్నారు. నిత్య జీవనంలో ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా భావితరాలకు మంచి వాతావరణాన్ని అందివ్వగలమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు, స్థానికులతో కలిసి గంగినేని చెరువు పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. పార్కులో విద్యార్థులు, నగరపాలక అధికారులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు పిచ్చి మొక్కలు, వ్యర్థాలు తొలగించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, హెచ్ఎం రమేష్ బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్లు లోకానాథం, నరసింహ, వార్డు సానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తున్న నగర కమిషనర్

జిల్లా వ్యాప్తంగా 175 మందికి పోస్టింగ్

పారదర్శకంగా బదిలీల కౌన్సెలింగ్..

బదిలీల కౌన్సిలింగ్ ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఒకే స్టేషన్‌లో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న, విఆర్‌లో ఉన్న 14 మంది ఏఎస్ఐలు, 59 మంది హెడ్ కానిస్టేబుల్స్, 102 మంది కానిస్టేబుల్స్‌లకు కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్ స్టేషన్లలో ఖాళీల ఆధారంగా రాత పూర్వకంగా అందించిన పోలీస్ స్టేషన్ ఆప్షన్స్‌ను పరిశీలించి, వారికి ఉన్న ఖాళీల ప్రకారం పారదర్శకంగా పోస్టింగ్స్ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొత్త నియామకాలలో విధులు ప్రారంభించి, సమర్థతతో, నిష్పక్షపాతంగా, ప్రామాణికతతో పనిచేయాలి. మీ కృషి పోలీస్‌శాఖకు మంచి పేరు తీసుకురావడంతో పాటు, ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందని తెలిపారు. మొత్తం కౌన్సెలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడిందని, సిబ్బందికి వారి ఆప్షన్లను గౌరవిస్తూ ఖాళీల ఆధారంగా పోస్టింగ్‌లు ఇవ్వబడ్డాయని తెలిపారు. కేటాయించిన స్టేషన్లలో విధులు చేపట్టే సిబ్బంది, నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా, స్థానిక ప్రజలకు సేవలు అందించాలని హితవు పలికారు. సమర్థతతో పనిచేయడం వల్ల మాత్రమే పోలీస్ శాఖకు పేరు, ప్రజల విశ్వాసం లభిస్తుందని ఎస్పీ తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ ఏవో మోహన్ రావు, డిపిఓ సిబ్బంది, ఐటి కోర్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పాలసముద్రం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ జూలై 26వ తేదీ అనారోగ్యంతో మరణించిన జయప్రకాష్ సతీమని రెడ్డిరాధాకు చిత్తూరు పోలీస్ కార్యాలయంలో శనివారం విడో ఫండ్ నుండి రూ.50,000, ఫ్లాగ్ ఫండ్ నుండి రూ.25,000ల చెక్కులను జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ చనిపోయిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పోలీస్‌శాఖ తరపున వారికి అన్నివిధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ డిపార్టుమెంటు తరపున అందాల్సిన ప్రయోజనాలు ఆలస్యమవ్వకుండా చూస్తామని, ఏవైనా సమస్యలు ఉంటే నిరభ్యంతరంగా సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు పోలీస్ ఆఫీస్ క్లర్క్ పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

ఆదికేశవులు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ ఎంపీ ఆదికేశవులు నాయుడు కుటుంబం సేవలు చిరస్మరణీయమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. శనివారం చిత్తూరులో మాజీ ఎంపీ, మాజీ టీటీడీ చైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడు, మాజీ ఎమ్మెల్యే డీఏ సత్యప్రభల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మురకంబట్టు కూడలి, సీటమ్స్ కళాశాల వద్ద ఆదికేశవులు విగ్రహానికి నివాళులు అర్పించారు. గాంధీ విగ్రహ సర్కిల్ వద్ద బలిజ సంఘం ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ తాను కూడా ఆదికేశవులును స్ఫూర్తిగా తీసుకొని రాణించినట్లు చెప్పారు. టిటిడి చైర్మన్‌గా తిరుమల పవిత్రతను పెంపొందించడానికి ఆయన కృషి చేశారని కొనియాడారు. తాగునీటి కోసం శ్రీనివాస ట్రస్ట్, సత్యసాయి ట్రస్టు ద్వారా ఆదికేశవులు కుటుంబం ఎంతో కృషి చేసిందన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా రాజకీయాల్లో తనదైన ప్రత్యేకముద్రను వేశారన్నారు. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో కూడా వ్యాపార, సేవారంగాల్లో ప్రతిభ చాటారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ హేమలత, బలిజ సంఘం నాయకులు డీకే బద్రీనారాయణ, ఆర్‌కే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, కాజూరు బాలాజీ, ఓఎం రామదాసు, ఆరణి తులసీరామ్, విశ్వనాథ్, వరదరాజులు, చలపతి, రాధాకష్ణ, కార్తీక్, లోచన్, నరసింహులు పాల్గొన్నారు.

ఆదికేశవులు విగ్రహానికి నివాళ్ళు అర్పిస్తున్న ఎంఎల్ఏ గురజాల

పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ నేతృత్వంలో స్థానిక ప్రభుత్వ ఐటిఐలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అంతర్జాతీయ కార్మిక సంస్థ ద్వారా వ్యవస్థాపకత అభివృద్ధిపై ఐదు రోజులు శిక్షణా కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా లీడ్ మేనేజర్ హరిష్, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారవడానికి మెలకువలు, వ్యాపార నిర్వహణశక్తి సామర్థ్యాలు గురించి అలాగే మహిళలు వ్యాపారంలో రాణించటానికి కావలసిన రుణసౌకర్యాలు ముఖ్యంగా ముద్రలోన్స్, అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ లోన్స్ సంబంధించి వివరించారు. గ్రూపులో ఉన్న ఎస్ఎస్‌జి మెంబర్స్‌కి తొందరగా రుణ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

సామాజిక తనిఖీలో రూ.96,987లు రికవరీ

ప్రజాశక్తి- కార్వేటినగరం: మండలంలో నిర్వహించిన ఎస్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీలో రూ.96,987లు రికవరీ చేసిటన్లు ద్వామా పీడీ రాజశేఖర్ తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న పీడీ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏటా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల్లో జరిగే అవినీతిని వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించడం జరిగిందన్నారు. ఉపాధిహామీ పనులకు సుమారు 9 కోట్లతో మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలతో, పలసాయ వృక్షాలు పెంపకంతో పాటు మెటిరీయల్ వర్కులు 1.68 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. తనిఖీలో భాగంగా పంచాయతీల వారీగా డీఆర్పీలు, క్షేత్రస్థాయి అధికారులు చేపట్టిన తనిఖీల్లో చోటు చేసుకున్న అవినీతిని గుర్తించి సంబంధిత వారి వద్ద నుంచి రూ.96,987 నగదు రికవరీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఏపీడీ శోభన్‌బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరువు నివారణలో భాగంగా ఉపాధిహామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చూస్తుందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ 100 రోజులు పనులు కల్పించి వారికి గిట్టుబాటు కూలీ అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లా అధికారులు సమీక్షంలో నిర్వహించిన సామాజిక ప్రజావేదికకు ఆశించన రీతిలో లబ్దిదారులు హాజరు కాకపోవడంతో అధికారులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారిణి గంగాభవాని, ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీపతి, ఎంపిఓ జాహ్నవి, ఎస్ఆర్పీ రవి, డీఆర్సీలు, క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

పిడి రాజశేఖర్ వివరాలు తెలుపుతున్న అధికారులు

చంద్రన్న పాలనలో సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి

వీకోటలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

ప్రజాశక్తి- వీ కోట: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కుంబార్లపల్లి పంచాయతీ పరిధి గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల పలు సమస్యలపై అందించి వినతులు స్వీకరించారు. అలాగే ప్రతి గడపకు వెళ్లి ఘటన వందరోజుల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నెరవేర్చిన హామీలను తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంబార్లపల్లి పంచాయతీ పరిధిలోని బాలయేంద్ర పల్లి తదితర గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేసి, ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత వర్షాబావ పరిస్థితుల దృష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తకుండా నిధులు ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పార్వతమ్మ, ఎంపిడిఓ మహమ్మద్ రఫీక్, ఎంఈవో చంద్రశేఖర్, ఏపీ అశోక్‌రెడ్డి, టిడిపి నాయకులు రామచంద్రనాయుడు, రంగనాథ్, రాంబాబు, నాగరాజు, ఇక్బాల్, చౌడప్ప, విశ్వనాథ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: పంచాయతీలోని తంగేళిమిట్ట, వెదరుకుప్పం, ఎస్‌టి కాలనీ గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను టిడిపి నాయకులు శనివారం వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి ఆధ్వర్యంలోఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి నరేష్, సచివాలయ సిబ్బంది దయాకర్, పద్మావతి, ధరణి, హైమావతి, ఎంపిటిసి నందిని, మునిరత్నంరెడ్డి, నాథముని, హేమశేఖర్ రెడ్డి, ఆనందరెడ్డి, మోహన్ రెడ్డి, సోమయ్య, పెద్దబ్బరెడ్డి, గౌరి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతికూల పరిస్థితుల్లో కూరుకుపోయిన రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలతో సకాలంలో స్పందించి ప్రతికూల పరిస్థితుల నుంచి ప్రజలను కాపాడిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. మండలంలోని నెలవాయి గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, ఎమ్మార్వో అమర్నాథ్ ఎంపీడీవో మోహన్ మురళి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సోమల: కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమల కందూరు ఇరికిపెంట తదితర పంచాయతీలలో కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది కలసి ప్రతి ఇంటికి వెళ్లి వందరోజుల పాలనలో ప్రజలకు ఏ ఏ సంక్షేమ పథకాలు అందజేశారు అన్న విషయాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేసి స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించారు. నాయకులు పాలమల్లి, కపిల సుబ్రహ్మణ్యం, చినబాబు, శంకర, సదాశివయ్య, వెంకటరత్న, పంచాయతీ కార్యదర్శులు జయశంకర్, సుధాకర్ కుమార్ పాల్గొన్నారు.

రామకుప్పం: ఎన్‌డిఏ ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి పేర్కొన్నారు. శనివారం పంద్యాల మడుగు, ఉంసిగానిపల్లి, బైపరెడ్లపల్లి, రాజపేట గ్రామపంచాయతీల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుడిపల్లి: మండలంలోని బెగ్గిలిపల్లి గ్రామపంచాయతీలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు బాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని బైరెడ్డిపల్లి సచివాలయం 1,2 ఆలపల్లి పంచాయతీలలో టిడిపి వంద రోజుల పరిపాలనపై ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. తహశీల్దార్, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, ఏవో గీతాకుమారి, పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, సర్పంచ్ కొమ్ము వెంకటేష్, ఏపీవో హరినాథ్ పాల్గొన్నారు

ఎస్ఆర్‌పురంలో ఎమ్మెల్యే థామస్

పెద్దపంజాణి: మండల కేంద్రంలోని పెద్దపంజాణి సచివాలయంలో 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని ఎంపీడీవో అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ జడ్పిటిసి ఎంపిటిసి చెంగారెడ్డి, ముబారక్, డి.కృష్ణ రెడ్డి, వేణు నాయుడు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు గొబ్బిళ్ల కోటూరులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పాల్గొని నియోజకవర్గంలో జరిగిన అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వార్డు కౌన్సిలర్ శారదమ్మ, సుబ్రహ్మణ్యం గౌడ్, వైస్‌చైర్మన్ గులషన్, కమిషనర్ రమణ రెడ్డి, తహసీల్దార్ ఇన్బనాథన్, రామచంద్ర నాయుడు, ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, నాగరాజు, ఖాజా పీర్, శ్రీధర్, మదన్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి లక్ష విరాళం

ఎమ్మెల్యేకు చెక్కును అందిస్తున్న దిలీప్ కుమార్

ప్రజాశక్తి- కార్వేటినగరం: స్థానిక శ్రీలక్ష్మీనరసింహ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయలను విరాళంగా అందిస్తూ చెక్కును స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కి కళాశాల డైరెక్టర్ దిలీప్ కుమార్ అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు ప్రతిఒక్కరు స్పందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో భాగస్వామ్యం అయినటువంటి విద్యార్థులు, తల్లిదండ్రులకు, యాజమాన్యానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్స్ జమున, కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, పురుషోత్తం, వెంకటేష్ పాల్గొన్నారు.

రూ.50వేలు ఆర్థికసాయం

పలమనేరు: పలమనేరు బేరీ వైశ్య సంఘం తరఫున విజయవాడ వరద బాధితులు సహాయార్థం భేరి సంఘం నాయకులు రూ.50వేల చెక్కును పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డికు శనివారం అందించారు. సంఘ అధ్యక్షులు బిఆర్‌సి.కుమార్, ప్రధానకార్యదర్శి జగన్నాథం, ట్రెజరర్ సోమశేఖర్, కూర్నిపల్లి గవన్న, బాలన్న, రెడ్డెప్ప, మల్లి, ప్రణీత్, ప్రవీణ్, బాలాజీ, త్యాగరాజులు, రాజా పాల్గొన్నారు.

లడ్డూ కల్తీ పై చర్యలు తీసుకోవాలి

మండల టిడిపి అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: తిరుమల లడ్డులో జరిగిన కల్తీపై చర్యలు తీసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తిరుమల లడ్డులను కల్తీ నెయ్యితో తయారు చేశారని దీనిపై చర్యలు చేపట్టాలని నిరసన వ్యక్తం చేశారు. జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోక ప్రకాష్ నాయుడు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, నాయకులు ధరణి, ప్రసాద్, రమణ, సూరినాయుడు పాల్గొన్నారు.

బృందావన్ స్కూల్లో అష్టావధానం

కవులను సన్మానిస్తున్న శైలజ కుమారి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్థానిక బృందావన్ పాఠశాలలో హరివిల్లు లలితకళావేదిక ఆధ్వర్యంలో అవధాని అవధాన ద్యుతి మల్లెల నాగరాజు ఆధ్వర్యంలో అష్టావధాన కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు విజయభాస్కర రావు, పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి, పాఠశాల డైరెక్టర్ చిరంజీవి ప్రియతేజ పాల్గొని వారిని సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డును అడ్డుకున్న అటవీశాఖ ఉద్యోగి

భూమి పత్రాలు చూపుతున్న రైతు

ప్రజాశక్తి- కుప్పంరూరల్: తన సొంత వ్యవసాయభూమిలో రోడ్డు పనులను అటవీశాఖ ఉద్యోగి అక్రమంగా అడ్డుకుంటున్నారని మునెప్ప తెలిపారు. సజ్జలపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 83లో 3.4 ఎకరాల వ్యవసాయ భూమిని 3 తరాలుగా అనుభవిస్తున్నామన్నారు. ఆ భూమిలో రోడ్డు ఏర్పాటు చేస్తుంటే అటవీ బీటు ఉద్యోగి అడ్డుకుని, తన భూమిని అటవీ భూమి అని, అందులో రోడ్డు ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమంటూ దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. భూమికి సంబంధించిన పత్రాలు చూపి తమ సొంత భూమిలో రోడ్డు ఏర్పాటును అడ్డుకోవద్దు అంటూ ప్రాధేయపడినా, అటవీ బీటు ఉద్యోగి సదరు పత్రాలు తప్పుడు పత్రాలని, అధికారులకు లంచాలు ఇచ్చి పత్రాలు పొందారని, అలాంటి పత్రాలు చెల్లవు అంటూ దురుసుగా ప్రవర్తించారని బాధితులు తెలిపారు. అంతేకాక అడవిలో పశువుల కాపరుల వద్ద లంచాలు అడుగుతూ హింసిస్తున్నారని తెలిపారు. ఈ విషయాలన్నింటినీ స్థానికంగా అందుబాటులో ఉన్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి గ్రామస్తులతో కలిసి తీసుకెళ్తామని తెలిపారు. అలాగే అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

ప్రయివేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోండి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రయివేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వారు శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరిని కలిసి నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ అధ్యక్షుడు చుట్టు గురవయ్య మాట్లాడుతూ పట్టణంలో నడుపుతున్న పలు ప్రైవేటు స్కూళ్లలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆదివారాలు తరగతులు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తద్వారా విద్యార్థులు స్వేచ్ఛను హరించడంతో పాటు మానసిక వేదనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు యాజమాన్యాలకు ఫీజులు, ర్యాంకులు తప్ప విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక అవసరాలపై దష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంగాధర్, శశి, ముని గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు సరిచేయండి

ప్రజాశక్తి- విజయపురం: మండలంలో మరమ్మతుకు గురైన చేతిపంపు సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ మోటార్ మరమ్మతుకు గురైనప్పుడు తాగునీటి ఇబ్బందిగా ఉందని, అంతే కాకుండా విద్యుత్ మోటార్ మరమ్మతుకు గురైయితే తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. చేతిపంపు ఉంటే తాగునీటి సమస్య రాదన్నారు. విజయపురం మండలంలో మొత్తం 25 పంచాయతీలో మరమ్మతుకు గురైన చేతిపంపులను సరి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో చంద్రమౌళిని వివరణ కోరగా మరమ్మతుకు గురైన చేతిపంపులను గుర్తించి, వాటికి అవసరమైన సామాగ్రిని తీసుకురావడం జరిగిందని, త్వరంలో వాటిని మరమ్మతు చేస్తామన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు

మొగిలి ఘాట్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన గంగాధర నెల్లూరు మండలం పాపిరెడ్డిపల్లి గ్రామనివాసి పద్మావతి కుటుంబానికి శనివారం గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆర్థికసాయంగా రూ.5 లక్షల చెక్కును అందజేశారు. వీరి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కృష్ణమ నాయుడు పాల్గొన్నారు.

ఉలవలు పంపిణీ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపాలని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోక ప్రకాష్ నాయుడు అన్నారు. శనివారం మండలంలోని గుంతూరు రైతు సేవ కేంద్రంలో ప్రత్యామ్నాయ పంట సాగుకు ప్రోత్సాహంగా సబ్సిడీ ఉలవ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, ఉప సర్పంచ్ బాలాజీ నాయుడు, లోకనాథం నాయుడు, ఆర్‌బికె సిబ్బంది హరీష్, విజయ్ కుమార్ రెడ్డి, వ్యవసాయాధికారి సాధరయ్య పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి- విజయపురం: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఐసీడీఎస్ సీడీపీవో కృష్ణవేణి తెలిపారు. మండలంలోని పాతర్కాడు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. బాలామృతంతో పండి పంటలు తయారు చేసి పిల్లలకు ఎలా తినిపించాలో తల్లులకు చూపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక ఆహారం క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచరు కళ, శరస, కన్నెమ్మ , ఉమ, ఏఎన్‌ఎం మునెమ్మ, ఆశా వర్కర్లు సంపూర్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో డబుల్ డెక్కర్ రద్దు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : ఒడిసాలోని బాలసోర్ వద్ద జరిగిన ఘోర ప్రమాదంలో 300మందికి పైగా ప్రయాణికులు మత్యువాత పడిన సంగతి తెలిసిందే. అటువంటి దుర్ఘటనలు తిరిగి జరగకూడదనే ఉద్దేశంతో భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునీకరిస్తోంది. పనులకు ఆటంకాలేర్పడతాయనే ఉద్దేశంతో కొన్నిరైళ్లను రద్దుచేయడం, మరికొన్నింటిని దారిమళ్లించి తిప్పడంలాంటివి చేస్తున్నారు. తాజాగా ఈనెల 29వ తేదీ నుంచి వచ్చేనెల ఒకటోతేదీ వరకు కొన్ని రైళ్లను రద్దు చేశారు. ఈనెల 29న తిరుపతి–విశాఖపట్నం డబుల్ డెక్కర్, ఈనెల 30న విశాఖపట్నం– తిరుపతి డబుల్ డెక్కర్ రద్దు చేశారు.

రెండు ప్రత్యేక రైళ్లు పొడిగింపు

దసరా, దీపావళి, ఛత్ పండుగ సీజన్లో ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి సికింద్రాబాద్–కొల్లం– సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. తిరుపతి నుండి బయలుదేరే తిరుపతి–శ్రీకాకుళం స్పెషల్ ఎక్స్ప్రెస్ (07442) రైలు అక్టోబర్ 6 నుండి నవంబర్ 10 వరకు (ఆదివారాలు) అందుబాటులో ఉంటుంది. తిరుపతిలో ప్రతి ఆదివారం సాయంత్రం 5.10 గంటలకు బయలుదేరుతుంది. ఇది మరుసటి రోజు ఉదయం 7.55 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. తిరుపతి, శ్రీకాకుళం రోడ్ స్టేషన్ల మధ్య రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, తదుపరి ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, అనకాపల్లి, వ్యాసం దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టాప్లు ఉంటాయి. ఈ రైలుకు సెకెండ్ ఏసీ–1, థర్డ్ ఏసీ– 2, స్లీపర్ క్లాస్– 13, జనరల్ సెకండ్ క్లాస్– 6, సెకండ్ క్లాస్ లగేజ్ కమ్ సిట్టింగ్ కోచ్, దివ్యాంగు– 2 కోచ్లు ఉంటాయి. సేవలను ప్రజల వినియోగించుకోవాలని రైల్వే అధికారులు పేర్కొన్నారు

నవయుగ వైతాళికుడు గురజాడ

ప్రజాశక్తి- గంగవరం: గురజాడ అప్పారావు నేటి కవులకు ఆదర్శమని తెలుగు సాంస్కృతిక సాహిత్య సేవాసమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు అన్నారు. శనివారం స్థానిక కళామందిరంలో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుజాడ రాసిన కన్యాశుల్కం నాటకం, పూర్ణమ్మ గేయం బాల్యవివాహాల కట్టడికి నాంది పలికిందని అన్నారు.

సోమల: మండల కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు మాట్లాడుతూ గురజాడ అప్పారావు ఎన్నో సంఘసంస్కరణలను తీసుకువచ్చారని, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు తప్పక తెలుసుకొని పాటించే విధంగా నడుచుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గౌతమ్ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు

గంగవరంలో..

వెదురుకుప్పంలో..

పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. 'దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా' అంటూ ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణా శారద శనివారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ భీమ మోహన్‌రావు మాట్లాడుతూ గురుజాడ ప్రతి రచనలోనూ స్త్రీని, స్త్రీ వ్యక్తిత్వాన్ని సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేశారన్నారు. స్త్రీలను ఉద్ధరించే ప్రయత్నం, స్త్రీలను తట్టి లేపి అభ్యుదయం వైపు నడిపించే ప్రయత్నం చేశారన్నారు. స్త్రీ అభివృద్ధి వైపు పయనించినప్పుడే దేశ అభివృద్ధి అని ఆయన నమ్మారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట పొలాలపై ఏనుగుల దాడులు

ప్రజాశక్తి -సదుం: మండలంలోని చెరుకువారిపల్లి, జోగివారిపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని రైతుల పంటల పొలాలపై శుక్రవారం రాత్రి ఏనుగుల గుంపు దాడి చేసి రైతులకు తీవ్రనష్టాన్ని మిగిల్చాయి. చెరుకువారి పల్లికి చెందిన రైతులు జనార్ధన్ రెడ్డి, చంద్రమ్మ, కృష్ణమ్మ, రెడ్డప్పరెడ్డిలకు చెందిన వరి, చెరకు పంటలను ఏనుగులు తిని తొక్కి నాశనం చేశాయి. అలాగే మరో రైతుకు చెందిన డ్రిప్పు పైపులను, మామిడి తోటకు ఏర్పాటు చేసిన ఇనుపుకంచె, రాతికూసాలను తొక్కేశాయి. బండి రాఘవకు చెందిన క్యాబేజీ పంటను తిని తొక్కి నాశనం చేశాయి. ఏనుగుల గుంపు ఇలా రాత్రి వేళల్లో పంటలపై దాడి చేసి నాశనం చేయడం వలన పంట నష్టపోతూనే ఉన్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు, రాత్రి పంట పొలాలకు నీళ్లు కట్టాలన్న, వ్యవసాయం పనులు చేసుకోవాలన్న ఏనుగుల గుంపు ఎక్కడ నుంచి ఎటువైపు నుంచి వచ్చి దాడి చేస్తాయోనని రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు. ప్రభుత్వం, ఫారెస్ట్ అధికారులను, ట్రాకర్ల సంఖ్యను పెంచి, ఏనుగుల గుంపును దూరంగా అటవీ ప్రాంతానికి దారి మళ్ళించే విధంగా చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

వరి పంటను తొక్కి నాశనం చేసిన ఏనుగులు

'పొలం పిలుస్తోంది' వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి- గుడిపల్లి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ నుంచి గుడిపల్లి మండలంలో కనమనపల్లి, గుండ్లసాగరం గ్రామాల్లో, 25న బెగిలపల్లి, శెట్టిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక సచివాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను వ్యవసాయ, అనుబంధశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. నాగరాజు మాట్లాడుతూ ప్రతి వారం మంగళ, బుధవారాల్లో నాలుగు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం, అనుబంధ శాఖల అధికారులు, రైతులతో కలసి పొలాలను సందర్శించి పంటలలో అనుసరించవలసిన నూతన ఆధునిక పద్ధతులు, తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడిన పొందే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం గురించి తెలుపుతామన్నారు. అలాగే కషాయాలు మరియు ద్రవ, ఘన జీవామృతం వాటి తయారీ పద్ధతులను, మట్టి నమూనా తీసే పద్ధతులు చేసి చూపించడం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధకశాఖ, రైతులకు సంబంధించిన ఇతరశాఖల ద్వారా అమలయ్యే పథకాలు, ఆ శాఖలలో ఉండేటటువంటి నూతన సాంకేతిక పద్ధతులు గురించి రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.

శ్రీవారి నడక భక్తులకు ఉచిత అన్నదానం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తమిళనాడు, బెంగుళూరు వంటి ప్రాంతాల నుండీ నడక ద్వారా శ్రీవారి దర్శనం కోసం వెళ్ళే భక్తులకు శ్రీ తరికొండ వెంగమాంబ అన్నదానం ట్రస్ట్ ఉచిత అన్న ప్రసాదన్ని అందిస్తూ పలువురి శ్రీవారి భక్తుల అభినందనలు అందుకుంటున్నారు. చిత్తూరు మీదుగా శ్రీవారి దర్శనంగా నడుచుకుంటు వెళ్ళే భక్తుల కోసం చిత్తూరు నగరంలోని కట్టమంచి వద్ద గల శాంతా రఘురామ్ కళ్యాణ మండంలో ఈ నెల 17వ తేది నుండీ ఉచితంగా అన్న ప్రసాదాలను నళిని తిరుకుమార్, ఈశ్వర్, వేలు, హరిప్రసాద్‌రెడ్డి, కరుణాకర్ సిద్దు, మురుగన్, మల్లి ఆచ్చారి, మాజి మేయర్ సుబ్రి, బాలాజి, ఉదయ్‌కుమార్, గుణ , శివ, మరుగన్, జయకుమార్ టీమ్ శ్రీ వారి భక్తులు అందించే నిత్యవసర సరుకులు, సంత నిధులు ఖర్చు చేసి రుచికరమైన భోజనం శ్రీవారి భక్తులకు అందిస్తున్నారు. వీరి సేవాభావాన్ని ఇతర రాష్ట్రాల నుండీ వ్యయప్రసాసలకొచ్చి శ్రీవారి దర్శనం కోసం నడుచుకుంటు వెళ్ళే భక్తులను ఉచితంగా అన్నం అందించడం పట్ల కృతజ్ఞతులు తెలియజేస్తున్నారు. ప్రతి ఏటా శ్రీవారి నడకదారి భక్తుల కోసం ఉచితంగా భోజనం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే అన్నదానం కోసం నిత్యసరాలు, విరాళం ఇవ్వదలచిన వారు 94408 23750, 90302 04205 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

శ్రీవారి నడక దారి భక్తులకు అన్నదానం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

ప్రజాశక్తి- కుప్పం టౌన్: ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ముప్పు అని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింకా లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని శనివారం రెండవ రోజు కొనసాగించారు. ఇందులో భాగంగా కళాశాల ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు చెత్తచదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.నారాయణ మూర్తి, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, అధ్యాపకులు శశికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు

సోమల: సోమల మండలంలోని అన్నెమ్మ గారి పల్లి, ఇరికిపెంట పంచాయతీలలో స్వచ్ఛతహే సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తూ రాత్రివేళల్లో ఫాగింగ్ పొగ దోమల నివారణ కోసం అందజేస్తున్నారు. ఆరోగ్యవంతమైన గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా పంచాయతీ సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు లలిత కుమారి, మేనక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు

తరచూ తప్పని ప్రమాదాలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: మండల పరిధిలోని సురేంద్రనగరం క్రాస్ రోడ్డు నుంచి అమ్మపల్లి క్రాస్ రోడ్డు వరకు దాదాపు 10 కిలోమీటర్ల దూరం వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడంతో తరచూ ప్రమాదాలు జరిగి వాహనదారులు గాయాలపాలవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు వారాల క్రితం రాత్రి 7 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు తీవ్రగాయాల పాలయ్యారని తెలిపారు. గతంలో గ్యాంగ్ కూలీలు ఉండేవారని వారు ప్రతిరోజు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించేవారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయా పంచాయతీ వారు కూలీలను పెట్టి తొలగించాలని, ప్రమాదాలు అరికట్టాలని మండల శాఖ అధికారులు దీనిపై దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు.

రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు

క్రైం న్యూస్

నాటు సారా ధ్వంసం

ప్రజాశక్తి- కుప్పం రూరల్: కుప్పం మండలం మొట్లచేను అటవీ ప్రాంతంలో నాటుసారా స్థావరాన్ని గుర్తించి పోలీసులు వాటిని ధ్వంసం చేశారు. తమిళనాడు ఆంధ్ర సరిహద్దులోని అటవీ ప్రాంతంలో నాటు సారా స్థావరాలపై అందిన సమాచారం మేరకు తమిళనాడు పోలీసులతో కలిసి ఆంధ్ర పోలీసులు దాడులు నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ నాటుసారా స్థావరాలను నిర్వహించడం, తయారు చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నాటుసారా స్థావరాల నిర్వాహకులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

అక్రమ మద్యం స్వాధీనం - వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి- పెద్దపంజాణి: కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న జి. జగపతిని అరెస్టు చేసినట్లు ఎస్సై బి.సహదేవి శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మండలంలోని కొళత్తూరు పంచాయతీ గల్లావారి పల్లి గ్రామానికి చెందిన జగపతి కర్ణాటక నుంచి కర్ణాటక మద్యాన్ని తీసుకొని పుంగనూరు– పలమనేరు జాతీయ రహదారి సమీపంలోని ముత్తుకూరు క్రాస్ వద్ద వస్తుండగా పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. దీంతో జగపతి ద్విచక్ర వాహనంలో మద్యం ఉన్నట్లు గుర్తించి అతన్ని అరెస్టు చేయడంతోపాటు మద్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్‌కు తరలించినట్లు ఆమె తెలిపారు.

అక్రమ టపాసుల నిల్వలపై దాడులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం : అక్రమ టపాసుల నిల్వపై దాడులు చేసి ఐదు లక్షల టపాసులను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండలంలోని కొత్తపల్లి మహేంద్ర ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఐదు లక్షల విలువ గల టపాసులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన

పంచాయతీ కార్యదర్శి మృతి

ప్రజాశక్తి- శాంతిపురం : మండల కేంద్రంలోని బాలాజీ కళ్యాణ మండపం ఎదురుగా కుప్పం– పలమనేరు జాతీయ రహదారిపై ఈనెల 13వ తేది జరిగిన రోడ్డు ప్రమాదంలో శాంతిపురం మండలం మొరసనపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగ సుబ్రహ్మణ్యంకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 ద్వారా కుప్పం పిఇఎస్ ఆసుపత్రికి తరలించారు. సుబ్రహ్మణ్యం పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి బెంగళూరు మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించారు. ఆయన స్వగ్రామం రామకుప్పం మండల పరిధిలోని ఆవులకుప్పం గ్రామంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మండలంలోని సచివాలయ సిబ్బంది, అధికారులు ప్రజాప్రతినిధులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలు మరమ్మతు చేయాలి

రహదారిపై గ్రామస్తుల ధర్నా

రహదారిపై ధర్నా చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

గుండ్ల కట్టమంచి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ మార్చాలని గుండ్ల కట్టమంచి గ్రామస్తులు శనివారం రాత్రి జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి శనివారం రాత్రి విద్యుత్ షాక్‌కు తగిలిందని వెంటనే గ్రామంలో విద్యుత్తు నిలిచిపోయిందని గత రెండు రోజులకు మునుపు గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఒకే కుటుంబానికి చెందిన తాతా, మనవడు మృతి చెందారని, రెండు రోజులు గడవక ముందే గ్రామంలో ఇళ్లల్లో విద్యుత్తు షాక్ కొడుతున్నదని దీనిపై విద్యుత్ సిబ్బందికి ఫిర్యాదు చేసిన స్పందన లేదని తెలిపారు. విద్యుత్ సమస్యల వలన మనుషులు చనిపోతున్నా పట్టించుకోరా అంటూ కలెక్టర్ వచ్చి సమస్యను పరిష్కరించాలని జాతీయ రహదారిపై ధర్నా దిగారు. రోడ్డుకు ఇరువైపులా దాదాపు 5 కిలోమీటర్ల పొడవు వాహనాలు నిలిచిపోయాయి. సీఐ శ్రీనివాసులు సిబ్బంది విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని బాధితులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు.

3న ఖాళీ టిన్‌ల విక్రయానికి సీల్డ్ టెండర్లు

ప్రజాశక్తి- తిరుమల :

తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాల్లో నెయ్యి, నూనె, జీడిపప్పు ప్యాకింగ్‌కు వినియోగించిన ఖాళీ టిన్‌లు రేటు కాంట్రాక్టు కింద సీల్డ్ టెండర్లను టీటీడీ ఆహ్వానిస్తోంది. టీటీడీ వినియోగించిన ఖాళీ టిన్‌లు 2025 మార్చి వరకు సేకరించవచ్చు. తిరుపతిలోని హరేకష్ణ రోడ్డులో గల మార్కెటింగ్ (వేలం) కార్యాలయంలో సీల్డ్ టెండర్లు అక్టోబరు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు అందజేయవలెను. ఇతర వివరాలకు మార్కెటింగ్ (వేలం) కార్యాలయాన్ని 0877–2264429 నంబరులో సంప్రదించగలరు.